# Three New Variants of Kurkure

# కుర్‌కురేలో మరో మూడు రకాలు

**హైదరాబాద్ :** పెప్సీకో ఇండియాలోకు చెందిన ప్రఖ్యాత నమ్‌కీన్ బ్రాండ్ కుర్‌కురే తాజాగా మరో మూడు రకాలను మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. బాలీవుడ్ తార, కుర్‌కురే బ్రాండ్ అంబాసిడర్ జూహిచావ్లా ఈ ఉత్పాదనలను మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2004 నుంచికూడా కుర్‌కురేతో నాకు అనుబంధం ఉందని, కుర్‌కురే తినడాన్ని తనెంతో ఎంజాయ్ చేస్తానన్నారు. నాణ్యతతో పాటుగా మారుతున్న అవసరాలకు, అభిరుచుకు అనుగుణంగా కురకురే నూతన ఉత్పాదనలను మార్కెట్లోకి ప్రవేశపెడుతోందని తెలిపారు. తాజాగా మూడు విభిన్న పప్పులతో ఈ నూతన రకాలు రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పెప్సీకో ఇండియా ఫుడ్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నళిన్ సూద్ మాట్లాడుతూ స్థానికతకు సంబంధించిన బాగా రుచికరంగా ఉండే నాణ్యతమైన ఉత్పాదనలను భారతీయ వినియోగదారులకు కురుకురే అందిస్తోందని తెలిపారు.

